మనం
కడప | అన్నమయ్య

## సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ



రైల్వే కోడూరు, ఫిబ్రవరి 1, మనం న్యూస్
రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆదివారం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. పలు వాహనాలు తనిఖీ చేసి ఫైన్ లు వేశారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చునని తెలిపారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని అలా చేస్తే వారి వలన ఏదైనా ప్రమాదాలు జరిగితేతల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు . మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇది ప్రాణాలను కాపాడుతుందని పలువురికి హితబోధ చేశారు. త్రిబుల్ డ్రైవింగ్, ఎక్కువ శబ్దం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నచేస్తున్న వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

# విచ్చల విడిగా అనుమతి లేకుండా చెట్లు నరికివేత






### పట్టించుకోని రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు గ్రామస్థాయి అధికారులకు అమ్యామ్యాలు..?

పెనగలూరు( ఫిబ్రవరి 01),మనం న్యూస్:గ్రామీణ ప్రాంతాలల్లో విచ్చల విడిగా అధికారుల అనుమతి లేకుండా చెట్లు నరికి వేస్తున్నారు.గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు గ్రామ సేవకులు, వీఆర్వో లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, తహసీల్దార్ ఉన్నప్పటికీ ప్రతి రోజు చెట్లు నరికి వేస్తున్నారు. అధికారులు బాధ్యత లేకుండా విధులు నిర్వహించడం వలన వృక్ష సంపద కనుమరుగవుతోంది. అక్రమంగా, అనుమతి లేకుండా చెట్లు నరికి వేస్తున్నారని రెవెన్యూ, అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించు కొక పోవడం విశేషం. అధికారుల నిర్లక్ష్యం వలన వాల్టా చట్టం మూలన పడుతోంది.

**– రెవెన్యూ అధికారులకు బాధ్యత లేదా..?**

గ్రామ స్థాయి లో ముదాం, వీఆర్వో లకు, మండల స్థాయిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, తహసీల్దార్ ఉన్నప్పటికీ నిర్లక్ష్యం గా తమ విధులు నిర్వహిస్తున్నారు.

గ్రామ స్థాయి అధికారులు అమ్యామ్యాలు తీసుకోవడం వలనే అనుమతి లేకుండా విచ్చల విడిగా చెట్లు నరికి వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పై స్థాయి అధికారులు దృష్టికి సమస్యలు తీసుకువెళ్లినా పట్టించుకునే వారే లేక పోవడం అక్రమార్కులు సునాయసం అక్రమంగా అనుమతి లేకుండా చెట్లు నరికి వేసి అక్రమ రవాణా చేస్తున్నారు.

**– అక్రమ రవాణాకు అటవీ శాఖ అధికారులు ప్రోత్సాహం**

రెవెన్యూ అధికారులు అనుమతి లేకుండా అక్రమంగా అనుమతి లేకుండా నరికి వేసిన చెట్ల మొక్కలను తప్పుడు మార్గంలో రవాణా ను చిట్వేలి రేంజ్ పరిధిలోని కొంత అధికారులు ప్రోత్సాహిస్తున్నారు. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా నరికి వేసిన చెట్ల మొక్కలు రవాణా చేయడానికి రవాణా అనుమతి ఏ నిబంధనల ప్రకారం, ఎంత డబ్బులు లంచాల రూపంలో తీసుకుని అటవీ శాఖ అధికారులు ఇస్తున్నారో ఉన్నతాధికారులకే తెలియాలి. రెవెన్యూ, అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన గ్రామీణ స్థాయిలో వృక్ష సంపద కనుమరుగవుతోంది. జిల్లా కలెక్టర్, అటవీశాఖ, రెవెన్యూ అధికారులు గ్రామీణ వృక్ష సంపద కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# సిల్క్ కేసులో చంద్రబాబుకు ఈడి క్లీన్ చిట్అ క్రమ అరెస్టు చేసిన డీఐజీ పై చర్య తీసుకోండి: మాజీ డైరెక్టర్ కొమరా



ఒంటిమిట్ట ఫిబ్రవరి – 01(మనం న్యూస్) స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడును 53 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో అక్రమంగా నిర్బంధించిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఈడి చంప దెబ్బ వేసింది. ఈ కేసులో ప్రత్యక్షంగా పరోక్షంగా చంద్రబాబు నాయుడుకి ఎలాంటి సంబంధం లేదని ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్ట రేట్ కోర్టులో వేసిన చార్జిషీట్లో పేర్కొనటం జగన్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదని రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు కొమరా వెంకట నర సయ్య అన్నారు. ఆదివారం ఒంటిమిట్టలో విలేకరులతో మాట్లాడుతూ కక్ష ద్వేషముతో నిండుకున్న జగన్ రెడ్డి ఎలాంటి సంబంధం లేకున్నా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు పేరును అక్రమంగా ఇరికించి 53 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో అక్రమంగా నిర్బంధించిన పాపానికి వైఎస్సార్ పార్టీ బంగాళాఖాతంలో కలిసిపోయింది. ఆ పార్టీకి 11 సీట్లు ఇచ్చి తగిన విధంగా ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. అర్ధరాత్రిలో నంద్యాలలో ఉన్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ను డి ఐ జి, కొల్లి రఘురాం రెడ్డి ఎలాంటి ఎఫ్ఐఆర్ లేకుండానే అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని డిఐజి పై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్ కేసులో చంద్రబాబు నాయుడు కి ఎలాంటి సంబంధం లేదని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఏసీబీ కోర్టులో వేసిన కేసును విత్ డ్రా చేసుకోవడం జరిగిందని, నేడు ఈడి చంద్రబాబుకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని కోర్టులో ఈడి చార్జెస్ షీట్ దాఖలు చేయడం చంద్రబాబు నిజాయితీకి ఒక ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది అన్నారు. జగన్ రెడ్డి కళ్ళల్లో ఆనందం చూసేందుకు పోలీస్ నియమాల్ని రాజ్యాంగ పరంగా న్యాయపరంగా అన్ని నియమ నిబంధనలను ఉల్లంఘించి అప్పటి డీఐజీ కొల్లి రఘురాం రెడ్డి చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. శాఖపరంగా కొల్లి రఘురాం రెడ్డి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హోంమంత్రి శ్రీమతి అనితకు విజ్ఞప్తి చేశారు. భారతదేశం లోని అన్ని నగరాల్లో పట్టణాల్లో అలాగే 70 విదేశాల్లో ఉంటున్న తెలుగువారు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు స్వచ్ఛందంగా ఎక్కడికక్కడ తీవ్రమైన నిరసనలు వ్యక్తం చేయడంతో చంద్రబాబు గారి ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా వెల్లడైందన్నారు. నేటి విలేకరుల సమావేశంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, పామూరు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# అంబటి, జోగి వ్యాఖ్యలు వైసిపి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట

### మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



వీరబల్లి , మనం న్యూస్, ఫిబ్రవరి 1, కడప జిల్లా.
వైసీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ వ్యాఖ్యలు వైసిపి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులతో కలిసి ఆదివారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో రాష్ట్ర రాజకీయాలతో పాటు జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను అభివృద్ధి చేయాలని అహర్నిశలు శ్రమిస్తున్న ఒక గొప్ప నాయకున్ని విమర్శించడంతో వైసిపి వారిని ప్రజలు చీత్కరించుకుంటున్నారని చెప్పారు. ఈ నేతలు వెంటనే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని చంద్రబాబు గారికి, లోకేష్ గారికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. టిడిపి నేతలను రెచ్చగొట్టి రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యను సృష్టించేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రంలో రాక్షస రాజ్యాన్ని నడిపారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తుంటే ఓర్వలేక చౌకుబారు విమర్శలు చేస్తున్నారని చెప్పారు. చంద్రబాబు గారిని విమర్శిస్తే వై యస్ జగన్ దగ్గర కేవలం మెప్పు పొందేందుకు తహతహలాడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో మట్లి సర్పంచ్ నాగార్జున ఆచారి, క్లస్టర్ కన్వీనర్ పి.చలపతి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, బీజేపీ నాయకులు నరేంద్ర గౌడ్, ఐ టిడీపీ కన్వీనర్ నాగ వెంకట రమణ,బీసీ నాయకులు తుమ్మల రమేష్, విజయ భాస్కర్ ,వీర నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబటి నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు: ఉమ్మలరాజు సుబ్బరాజు



ఓబులవారిపల్లి, జనవరి 1 మనం న్యూస్: వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు సంస్కారహీనమైన భాషను వాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని, దీనికి ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని టీడీపీ సీనియర్ నాయకులు ఉమ్మలరాజు సుబ్బరాజు డిమాండ్ చేశారు. ఆదివారం బొమ్మ వరం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుబ్బరాజు మాట్లాడుతూ నలభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ లేని విధంగా, ఒక మాజీ మంత్రి స్థాయి వ్యక్తి నోటికొచ్చినట్లు బూతులు మాట్లాడటం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ప్రపంచ పటంలో తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తిగా, దేశ రాజకీయాలను శాసించిన మేధావిగా చంద్రబాబుకు ఉన్న పేరును మసకబార్చే ప్రయత్నం చేస్తే ప్రజలు సహించబోరని హెచ్చరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రిపై బురద జల్లడం అంబటి రాంబాబు దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని మండిపడ్డారు. తన స్థాయిని మర్చిపోయి అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి, తక్షణమే ముఖ్యమంత్రికి మరియు తెలుగు రాష్ట్రాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు స్పష్టం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమని, కానీ వ్యక్తిత్వ అనుచిత పదజాలంతో దూషణకు పాల్పడినందుకు కాలమే సమాధానం చెబుతుందని అన్నారు.

## బసవేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి మహోత్సవ వేడుకలు



ముద్దనూరు, జనవరి, ఫిబ్రవరి, 01 (మనం న్యూస్)
మండలంలోని బొందల కుంట గ్రామంలో అతి ప్రాచీనమైన శ్రీ బసవేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా మహాశివరాత్రి మహోత్సవాలు వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు అనిల్ స్వామి తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీన జరుగు మహాశివరాత్రి మహోత్సవానికి రావలసిందిగా మాజీ రాజ్యసభ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డిని ఆదివారం వేంపల్లి పట్టణం తన నివాసనంలో ఆలయ అర్చకులు బి అనిల్ స్వామి, ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, ముని కిరణ్, ఉదయ్ కిరణ్, ఓబులేసు, గౌతమ్, పవన్ ఆహ్వానించారు. మండలప్రజలు శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆ మహా శివుని దర్శించుకుని వారి ఆశయాలను పొందాలని కోరారు.

## బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫీసుని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



మనం న్యూస్ : ప్రొద్దుటూరు యర్రగుంట్ల బైపాస్ రోడ్డు సాయి రాజరాజేశ్వరి సినీహబ్ కాంప్లెక్స్ నందు బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి వారి బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫీసుని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య , రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎం ముక్తియార్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి గారు,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, లింగాపురం AGR బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలుచోట్ల సిసి రోడ్లు భూమి పూజ చేయనున్న ముక్కా రూపానంద రెడ్డి



రైల్వే కోడూరు, ఫిబ్రవరి 01, మనం న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని రైల్వేకోడూరు మండలం రెడ్డివారి పల్లి గ్రామం నందు మధ్యాహ్నం రెండున్నర గంటలకు సిసి రోడ్డుకు భూమి పూజ నిర్వహించి అనంతరం మండలంలోని సూర్యపురాజు పల్లి , పివిఆర్ కండ్రిక, బుడుగుంట పల్లి, రైల్వే కోడూరు పట్టణం నందు సిసి రోడ్లకు భూమి పూజ చేసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందని రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు..

## చంద్రబాబుపై అంబటి అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరం:రాటాల రామయ్య




సిద్ధవటం,ఫిబ్రవరి 01(మనం న్యూస్) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంబటి తీరును జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని ఆయన హితవు పలికారు. ఈ సందర్భంగా రాటాల రామయ్య మాట్లాడుతూ.. రాజకీయాల్లో విభేదాలు ఉండటం సహజమని, అయితే వాటిని ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి గానీ, ఇలా వ్యక్తిగత దూషణలకు దిగడం సమంజసం కాదని మండిపడ్డారు.ఇటువంటి అవమానకర వ్యాఖ్యల వల్ల రాజకీయ వాతావరణం కలుషితం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా వైసీపీ నాయకులు ఇవే నోటి దురుసు మాటలతో ప్రజల్లో పలచనయ్యారని, ఇప్పటికైనా ఆ పద్ధతి మార్చుకోవాలని సూచించారు.తెలుగుదేశం పార్టీ అధినేత, అనుభవజ్ఞుడైన నాయకుడు చంద్రబాబు నాయుడు పట్ల గౌరవం లేకుండా మాట్లాడటం అంబటి రాంబాబు అహంకారానికి నిదర్శనమని రామయ్య విమర్శించారు. అధికారం కోల్పోయిన అసహనంతోనే అంబటి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కూటమి నాయకత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం అర్థం లేని విమర్శలతో పబ్బం గడుపుకుంటున్నారని రాటాల రామయ్య పేర్కొన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్తులో ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతమైతే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

### అంబటి ఇంటిపై దాడి. పతనానికి నాంది: సానుగారి విశ్వనాథ్ రెడ్డి



ఓబులవారిపల్లి ఫిబ్రవరి1 మనంన్యూస్: ఓబులవారి పల్లిలో మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసంపై జరిగిన దాడి రాజకీయ దుర్మార్గమని, ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు వంటిదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు సానుగారి విశ్వనాథ్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ఆదివారం ఓబులవారిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం అండతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు బరితెగిస్తున్నాయని మండిపడ్డారు.మాజీ మంత్రి ఇంటిపై దాడి చేసి, నిప్పంటించడం వంటి నీతిమాలిన చర్యలకు పాల్పడటం టీడీపీ పతనానికి నాంది అని విశ్వనాథ్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా దాడులు జరగడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి ఫ్యాక్షనిజం ధోరణిని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే 2029 ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వానికి జనం తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని విశ్వనాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛమైన, అవినీతి రహిత పాలన అందించేందుకు జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని కొనియాడారు.


## రోడ్డుకు ఇరువైపుల కమ్మేసిన కంప చెట్లు, పిచ్చి మొక్కలు

### సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించాలని పలు గ్రామాల ప్రజల ఆవేదన



చిట్వేలి మనం న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1: గత కొద్ది నెలల క్రితం అప్పుడప్పుడు వర్షాలు పడిన కారణంగా విపరీతంగా రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని ఈ సమస్య చిట్వేలి మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఈ సమస్య ఉందని ప్రజలు తెలియజేశారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానిక గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని ఎం.రాచపల్లి గ్రామానికి వెళ్లే మార్గం అత్యంత గోచారంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పిచ్చి ముక్కులు పెరిగిపోవడంతో స్కూలు బస్సులు కానీ, వాహనదారులు కానీ చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేయడం నీతిమాలిన చర్య: సిహెచ్.రమేష్ బాబు



రైల్వే కోడూరు, ఫిబ్రవరి 01, మనం న్యూస్: వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రైల్వే కోడూరు పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు దాడి చేయడం ఇంటికి నిప్పంటించడం దారుణమైన చర్యని దీన్ని వైఎస్ఆర్ పార్టీ తీవ్రముగా ఖండిస్తుందని ఇటువంటి దాడులు ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం పార్టీకి 2029 లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, వైఎస్ఆర్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన తెస్తారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ సంయుక్త కార్యదర్శి నందా బాలసుబ్రమణ్యం, కస్తూరి రామకృష్ణయ్య, ఎనుముల రత్నయ్య, తన్నీరు ఆంజనేయులు, బొంపల్లి నాగరాజు, దామర్ల సిద్దయ్య, డివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బిజెపి

రాయచోటి ,మనం న్యూస్, ఫిబ్రవరి 1 ,అన్నమయ్య జిల్లా.

రాష్ట్ర ప్రజలు ఇప్పటికే తగిన తీర్పు ఇచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని 11 సీట్లకే పరిమితం చేసి పక్కన కూర్చోబెట్టారు. అయినా జగన్ మోహన్ రెడ్డి మరియు ఆయన అనుచరుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదు అన్నారు. నిన్న బీసీ మంత్రులను అవమానకర పదజాలంతో దూషించిన జగన్ మోహన్ రెడ్డి, నేడు ఆయన అనుచరుడు అంబటి రాంబాబు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు పై, ఆయన తల్లిపై అసభ్య వ్యాఖ్యలు చేయడం అత్యంత నీచమైన మరియు ఖండనీయమైన చర్య. గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు సతీమణిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీరే, ఇప్పుడు తల్లి గురించి కూడా బజారు భాషలో మాట్లాడించడం సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి. మహిళల పట్ల, తల్లుల పట్ల గౌరవం లేని ఈ తరహా వ్యాఖ్యలు వైఎస్ఆర్‌సీపీ రాజకీయ సంస్కృతికి నిదర్శనం. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన,



నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు గారిపై ఇలాంటి చిల్లర వ్యక్తులు నోటికొచ్చినట్లు మాట్లాడడం రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ సహించరు. అంబటి రాంబాబు వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కాళ్లు పట్టుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి. అలాగే మహిళలపై, తల్లిపై అసభ్య వ్యాఖ్యలు చేసినందుకు పోలీస్ శాఖ తక్షణమే కేసు నమోదు చేసి అతడిని అరెస్ట్ చేయాలి.

ఇదే సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా నైతిక బాధ్యత తీసుకొని అంబటి రాంబాబును పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలి. ఇలాంటి నీచ రాజకీయాలను చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఈ అసభ్య సంస్కృతికి గట్టి ప్రతిఘటన ఎదురవుతుందని స్పష్టంగా హెచ్చరిస్తున్నాను. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి పట్టిన దురదృష్టమని మరోసారి రుజువైంది అని తెలిపారు.

# రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

రాజంపేట మనం న్యూస్ ఫిబ్రవరి 1: రాయలసీమ విద్యార్థుల, యువజనల విద్య ఉపాధి హక్కులకై ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర పిలుపునిచ్చారు. రాజంపేట పట్టణంలోని బీసీ బాలుర కళాశాల వసతి గృహం నందు కరపత్రాలను విడుదల చేశారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర మాట్లాడుతూ ఫిబ్రవరి 4 కడప నగరంలో యుటిఎఫ్ భవన్ నందు జరుగు రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ముఖ్య వక్తులుగా రాయలసీమ ఉద్యమ నేత భూమన్ గారు, ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి రాంకుమార్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్, హరికృష్ణ గారు హాజరవుతారని అన్నారు తరతరాలుగా రాయలసీమ తీవ్ర కరువులకు గురవుతూనే ఉంది. దీనికి కారణం




రాయలసీమ ప్రజలు వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అన్ని రంగాల్లో వెనుకబాటు గురవుతుందనీ అన్నారు. 78 ఏళ్ల స్వాతంత్రంలో 43 సంవత్సరాలు రాయలసీమ నాయకులే పరిపాలన సాగించాలని అన్నారు. కానీ రాయలసీమ ప్రాంతం కరువు కాటకాలకు గురైతుందని అన్నారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 3267 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే రాయలసీమ జిల్లాల్లో 1311 మంది విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని అన్నారు. కరువు మూలంగా చదువుకున్న నిరుద్యోగ యువత పనులు లేక వారి శక్తి సామర్థ్యాలు నిర్వీర్యమైపోయాయని అన్నారు. రాయలసీమ విద్యార్థి యువజన విద్య ఉపాధి హక్కులకై రాయలసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలని సాంకేతిక విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాయలసీమలో ఉన్న ఒక్కొక్క యూనివర్సిటీకి 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని విభజన హామీల అమలు చేయాలని రాయలసీమ హక్కులకై రాయలసీమ సమగ్రభివృద్ధికై లక్ష కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాయలసీమ ప్రాంతీయసదస్సును నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు రాయలసీమ జిల్లాల నుండి పెద్ద సంఖ్యల హాజరైతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు మహేందర్, సిద్దిక్ అబ్రహం, శివ, శామ్ సుందర్, శివ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి


### విద్యుత్ శాఖలో పేరూరు యుగంధర్ సేవలు మరువలేనివి..

### రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి





రాయచోటి ,మనం న్యూస్, ఫిబ్రవరి 1, అన్నమయ్య జిల్లా.



పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని పీడిఆర్ కల్యాణ మండపంలో పేరూరు యుగంధర్ పదవీ విరమణ సన్మాన మహోత్సవానికి రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని గత 37 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పేరూరు యుగంధర్ పని చేసి పదవి విరమణ పొందడం జరిగిందన్నారు. పేరూరు యుగంధర్ ప్రతి ఒకరి మన్ననలు పొంది క్రమశిక్షణతో పట్టుదలతో వృత్తినే దైవంగా భావిస్తూ ఎందరికో సేవలు అందించిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. పేరూరు యుగంధర్ నిండునూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయన కుటుంబ సభ్యులు సుఖ సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేరూరు యుగంధర్ గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## టిడిపి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన 4వ వార్డు కౌన్సిలర్ కొలిమి హారూన్ భాషా

### ఇటీవల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిక






రాయచోటి, మనం న్యూస్, ఫిబ్రవరి 1, అన్నమయ్య జిల్లా.

ఆదివారం రోజు పట్టణంలోనే మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాయచోటి 4వ వార్డు వైసీపీ కౌన్సిలర్, వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కొలిమి హారూన్ భాషా,కొలిమి ఇనాయత్ భాషా, ఖాతీబ్ సోహరాబ్ (సర ఇండస్ట్రీస్), మొగల్ ఫైజాన్, మహమ్మద్ ఆడమ్, అలీ నవాజ్, గణి, నోరుల్లహ్ పలువురు ముఖ్య వైసీపీ నేతలు రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో విశ్వాసం, నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. పార్టీలో చేరే నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి టీడీపీ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి పాల్గొన్నారు.

## వికసిత భారత్ లక్ష్యానికి, దేశ అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన కేంద్ర బడ్జెట్

రాయచోటి, మనం న్యూస్, ఫిబ్రవరి 1, అన్నమయ్య జిల్లా.



ఉపాధి, యువత భవిష్యత్తుపై స్పష్టమైన దృష్టితో కేంద్ర బడ్జెట్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా ఈ బడ్జెట్...మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ నేడు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దేశ ఆర్థికాభివృద్ధికి దిశానిర్దేశం చేసే విధంగా ఉందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, రవాణా రంగానికి పెద్దపీట వేయడం వల్ల దేశవ్యాప్తంగా కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, పెట్టుబడులకు ప్రోత్సాహం, ఉపాధి సృష్టి, యువత నైపుణ్యాభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదపడుతుందన్నారు. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకారం పెంచేలా బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఉపయోగపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. దేశాన్ని వికసిత భారత్ దిశగా నడిపించే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదప్రజల పట్ల మానవత్వం చాటుకున్న టిడిపి నాయకులు రాజుకుంట నరసింహ

### కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేత



చిట్వేలి మనం న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1: చిట్వేలీ మండల కేంద్రంలోని రాజుకుంట పంచాయతీ చింతలచిలుక గ్రామానికి చెందిన పిల్లిపోగు చిన్నక్క, ఇనుకోలు ఈశ్వరయ్య అనారోగ్యంతో కడప రిమ్స్ నందు చికిత్స పొందుతున్నారన్న. విషయం తెలుసుకున్న చిట్వేలి మండల టిడిపి నాయకులు, సర్పంచ్ రాజుకుంట నరసింహ ఆదివారం కడప రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వారికి పింఛన్ అందజేసే అధికారిని స్వయంగా తన వాహనంలో కడప రిమ్స్ కి తీసుకెళ్లి వారి ఇరువురికి ఫింగర్ వేపించి ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు చొప్పున ఇప్పించారు. అనంతరం రాజుకుంట నరసింహ వారి ఇరువురిని పరామర్శించి వారి ఆరోగ్యం పట్ల డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఏమి అవసరం



ఉన్నా నాకు ఫోన్ చేయండి అని మీ ఖర్చులకు డబ్బుల కావాలన్నా, ఏమైనా ఇబ్బందులు ఉన్న నాకు తెలియజేయండి అని చికిత్స పొందుతున్న బాధితులకు ధైర్యం చెప్పారు. చిట్వేలి మండలంలోనీ ప్రజలు ఏమైనా ఇబ్బంది ఉంటే నేనున్నాను అంటూ ప్రజల పట్ల మానవత్వం చాటుకున్న రాజుకుంట నరసింహను పలువురు అభినందిస్తున్నారు. ప్రజలు ఎవరైనా ఫోన్ చేసి సహాయం కోరితే నేనున్నానంటూ స్పందిస్తూ పేద ప్రజలకు సహాయం చేస్తున్నారు.